సంపుటి : 8
సంచిక : 18
పేజీలు : 4

సోమవారం
04.08.2025

మెయిన్
# టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

మండల / నియోజక వర్గం /
జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్
ఏజెంట్లు కావలెను

కేంద్రప్రభుత్వ డిజిటల్ మీడియా (2021) గైడ్ లైన్స్‌కి లోబడి నిర్వహణలో ఉన్న జీఎస్టీ లైసెన్స్ కలిగిన టీమీడియా (డిజిటల్) లో పని చేయడానికి మండల / నియోజక వర్గం/ జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను.

అనుభవం ఉన్న వారికీ ప్రాధాన్యత, కొత్త వారికీ అవకాశం కలదు.
వివరాలకు కోసం : 8919710365, 7382990365, 8498972434 కాల్ / మెసెజ్ చేయండి.

GSTIN:36FDKPS1308P1ZX
టి-మీడియా
సామాజికం ... ప్రజల పక్షం...
Spot Speed NEWS
epaper,www.tmedia.net.in YouTube facebook

## బనకచర్ల ప్రాజెక్టును
# అడ్డుకొని తీరుతాం



- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- ఎంతటి పోరాడటానికైనా సిద్ధం
- మంత్రులు తుమ్మల, అడ్లూరి, పొన్నం

**టి మీడియా,ఆగస్టు 3,ధర్మారం:** గోదావరి నదిపై అనుసంధానంగా ఏపీ ప్రభుత్వం అక్రమంగా నిర్మించే తలపెట్టిన బనకచర్ల ప్రాజెక్టును తమ ప్రభుత్వం అడ్డుకొని తీరుతుందని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు ఆదివారం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో పాటు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, దివ్యాంగుల శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్న ప్రభాకర్ పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలో పర్యటించారు.స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేయడంతో పాటు రూ.45.1 కోట్ల వ్యయంతో నిర్మించ తలపెట్టిన ఐటీఐ భవన నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి మంత్రి లక్ష్మణ్ కుమార్ అధ్యక్షత వహించగా ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గోదావరి నదికి అనుసంధానంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అక్రమంగా నిర్మించ తలపెట్టిన బనకచర్ల ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని ఆయన వెల్లడించారు. తాను సిడబ్ల్యుసి కి లేఖ రాయడంతో కేంద్ర ప్రభుత్వం అట్టి ప్రాజెక్టు నిర్మాణానికి అభ్యంతరం తెలిపిందని ఆయన తెలిపారు.అదేవిధంగా ఇటీవల ఢిల్లీలో కేంద్ర జల వనరుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ఏపీ, తెలంగాణ ముఖ్యమంత్రి హాజరుకాగా సీఎం రేవంత్ రెడ్డి తో పాటు తాను ఆ సమావేశంలో బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణానికి అడ్డు చెప్పామని ఆయన



వివరించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకొని తీరుతామని ఎంతటి పోరాటానికైనా తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణంపై ప్రభుత్వం రాజీ పడే ప్రసక్తే లేదని ఆయన ప్రకటించారు. రాష్ట్ర మంత్రి లక్ష్మణ్ కుమార్ చేసిన వినతి మేరకు స్పందించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ధర్మపురి నియోజకవర్గ పరిధిలోని ధర్మారం మండలం పత్తిపాక గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి రిజర్వాయర్ నిర్మాణం చేయడానికి తమ వంతు కృషి చేస్తామని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆ ప్రాజెక్టు నిర్మాణం కోసం డి పి ఆర్ తయారు చేయడానికి రూ. 1కోటి 10 లక్షల నిధులను కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు.అదేవిధంగా ఈ ప్రాజెక్టు పూర్తి కోసం రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క తో పాటు తాను ఇట్టి రిజర్వాయర్ నిర్మాణం కోసం నిధుల కేటాయింపు కోసం కృషి చేస్తామని ఉత్తమ్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు. అదేవిధంగా అర్ధాంతరంగ నిలిచిన నంది రిజర్వాయర్ లింక్ కాలువ నిర్మాణానికి రూ.3.26 కోట్లు, కొత్తపల్లి గ్రామానికి ఎస్సారెస్పీ డి 83/బి 1ఎల్ కాలువ నిర్మాణం అసంపూర్తిగా నిలిచిన నేపథ్యంలో భూసేకరణ కోసం రూ.5 కోట్ల నిధులు మంజూరు చేస్తామని ఆయన ప్రకటించారు. యశ్వంతరావు పేట చెరువు పూడిక తొలగించడం, అక్కేపల్లి లిఫ్ట్ పూర్తి చేయించడం, గోదావరి నదికి అనుసంధానం ఉన్న 6 లిఫ్టుల మరమ్మ కోసం రూ.82 లక్షల కేటాయిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

### పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణం చేపడుతాం : మంత్రి లక్ష్మణ్‌కుమార్

రాష్ట్ర మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ నిరుపేద విద్యార్థుల ఉపాధి అవకాశాల కోసం ధర్మారం మండలానికి ఐటిఐ కళాశాల మంజూరు చేయించడంతోపాటు భవన నిర్మాణానికి ప్రభుత్వం నుంచి రూ.45.15 కోట్ల నిధులను మంజూరు చేయించడం ఆనందంగా ఉందని అన్నారు. అదేవిధంగా పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణం కోసం డిపిఆర్ తయారు చేయడానికి ప్రభుత్వం చేయడం హర్షనీయమని అన్నారు. తన పదవి కాలంలో మండలంలో అనేక అభివృద్ధి పనులు చేస్తానని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

### ఆయిల్‌పామ్ తోటల సాగు పెంచాలి : మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ నీటి అవసరం ఎక్కువగా ఉన్న వరి,పత్తి, మిర్చి సాగును రైతులు తగ్గించడమే శ్రేయస్కరమని అన్నారు. నీటి అవసరం తక్కువగా ఉన్న ఆయిల్ పామ్ తోటలు సాగు చేసి ఆర్థికంగా రైతులు ఎదగాలని అన్నారు. తాను కూడా ఆయిల్ పామ్ తోటలు సాగు చేస్తున్నానని ఉదాహరణ అని ఆయన చెప్పుకొచ్చారు. సిద్దిపేట జిల్లాలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని నెలకొల్పుతామని తదనంతరం జిల్లాకు ఒక ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.

### ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం.. : మంత్రి పొన్నం ప్రభాకర్

రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. మహాలక్ష్మి పథకం లో భాగంగానే ఆర్టీసీ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణం చేయడానికి అవకాశం కల్పించామని అన్నారు. అదేవిధంగా తమ ప్రభుత్వం గురుకులాలు, వసతి గృహాలు నివాసం ఉండే విద్యార్థుల మెస్ చార్జీలను పెంచిందని, గృహా జ్యోతి ద్వారా ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచితంగా విద్యుత్తును అందిస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహన్, అడిషనల్ కలెక్టర్ వేణు, డీసీఎస్ఓ శ్రీనివాస్, డీపీవో వీర బుచ్చయ్య, ఐటీఐ ఆర్డీడీ సీతారాం , పెద్దపల్లి ఐటిఐ కళాశాల కన్వీనర్ బి. వెంకట్ రెడ్డి, ఎంపీడీవో అయినాల ప్రవీణ్ కుమార్, ఇన్చార్జి తహసిల్దార్ ఉదయ్ కుమార్, ఏఎంసీ చైర్మన్ లావుడియా రూప్ల నాయక్, వైస్ చైర్మన్ అరిగే లింగయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 7న ఇండియాకు భేటీ
## సమావేశ అజెండాపై ఉత్కంఠ

**టి మీడియా, ఆగస్ట్ 3,ఢిల్లీ బ్యూరో :**



గత ఎన్నికల్లో 70 నుంచి 80 లోక్‌సభ స్థానాల్లో రిగ్గింగ్ జరిగిందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆరోపణలు చేసిన మరుసటి రోజే ఆదివారం మరో విషయం వెలుగులోకి వచ్చింది. లోక్‌సభ విపక్ష నేత రాహుల్‌గాంధీ తన నివాసంలో ఆగస్టు 7న (గురువారం) రాత్రి విపక్ష ఇండియా కూటమి నేతలకు డిన్నర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిసింది. ఈ సందర్భంగా పలు ముఖ్య అంశాలపై విపక్ష నేతలు చర్చిస్తారని సమాచారం. బిహార్‌లో ప్రస్తుతం ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న ఓటరు జాబితా సమగ్ర సవరణప్రక్రియ, మహారాష్ట్ర ఓటరు జాబితాలపై ఆరోపణలు, ఆపరేషన్ సిందూర్, భారత్ - అమెరికా వాణిజ్య ఒప్పందం, భారత్‌పై ట్రంప్ విధించిన సుంకాలపై ఈ సమావేశంలో చర్చించే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తెలిపాయి. తాను తప్పకుండా ఆగస్టు 7న జరిగే ఇండియా కూటమి సమావేశానికి హాజరవుతానని నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ నేత ఫరూఖ్ అబ్దుల్లా శనివారం రోజ్తే వెల్లడించారు.త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ-జేడీయూ కూటమిని గెలిపించేందుకే బిహార్‌లో ఓటరు జాబితాల సవరణ ప్రక్రియను చేపట్టారని ఆయన ఆరోపించారు. ఈ అంశాలను సమావేశంలో తాను ప్రస్తావిస్తానన్నారు. బిహార్‌లో ప్రస్తుతం అధికారంలో ఉన్న వాళ్లనే తిరిగి గెలిపించేందుకు ఇప్పటికే ఏర్పాట్లు చేశారని ఫరూఖ్ అబ్దుల్లా వ్యాఖ్యానించారు. తనకు కూడా రాహుల్ గాంధీ నుంచి పిలుపు వచ్చిందని, ఆగస్టు 7న జరిగే సమావేశానికి హాజరవుతానని సీపీఐ నేత డీ రాజా చెప్పారు. సమావేశ ఎజెండా ఏమిటనేది ఇంకా తెలియదన్నారు. త్వరలోనే అన్ని విషయాలు తెలుస్తాయని పేర్కొన్నారు.

### ఈసీ సమాధానాలు చెప్పాలి : ప్రియాంకా చతుర్వేది

బిహార్‌లో ఓటర్ల తొలగింపు, మహారాష్ట్రలో లక్షలాది ఓటర్ల చేరికతో ముడిపడిన ఆరోపణలపై కేంద్ర ఎన్నికల సంఘం నుంచి సమాధానాలు రావాల్సి ఉందని శివసేన (ఉద్ధవ్) నాయకురాలు ప్రియాంకా చతుర్వేది అన్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరిగే సమయంలో 45 లక్షల మంది ఓటర్లను ఎలా చేర్చారు? చివరి గంటలో ఓటరు జాబితాల నుంచి 70 లక్షల మంది ఓటర్లను ఎలా తొలగించారు? అనే ప్రశ్నలకు ఈసీ సమాధానం చెప్పాలని ఆమె కోరారు. ఈ అంశాలను ఆగస్టు 7న రాహుల్ గాంధీ నివాసంలో జరిగే భేటీలో ప్రస్తావిస్తామన్నారు. బిహార్‌లో ఓటరు జాబితాల నుంచి ఓటర్ల పేర్లను ఎందుకు తొలగిస్తున్నారు? బిహార్‌కు చెందిన వలస కూలీల ఓట్లకు ఎందుకు ఎసరు పెడుతున్నారు? అనే అంశాలపై క్లారిటీ రావాల్సి ఉందని ప్రియాంకా చతుర్వేది చెప్పారు. పహల్గాం ఉగ్రదాడి సహా ఏ అంశంపైనా జవాబుదారీగా పార్లమెంటుకు బదులిచ్చేందుకు కేంద్ర హోంశాఖ సిద్ధపడటం లేదన్నారు. భారత ప్రజల రక్తాన్ని పణంగా పెట్టి, కేవలం డబ్బుల కోసం పాకిస్థాన్‌తో టీమిండియా క్రికెట్ మ్యాచ్‌లకు మోదీ అనుమతించడం దారుణమని ఆమె పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ వల్ల చోటుచేసుకున్న రక్తపాతాన్ని మరువరాదన్నారు.

### రెండోసారి కూటమి భేటీ

పార్లమెంటు వర్షాకాల సమావేశాలు మొదలైనప్పటి నుంచి ఇండియా కూటమి భేటీ కానుండటం ఇది రెండోసారి. జులై 19న జరిగిన కూటమి వర్చువల్ సమావేశంలో దాదాపు 24 మంది పాల్గొన్నారు. హాజరైన నేతల్లో శరద్ పవార్ (ఎన్‌సీపీ - ఎస్‌పీ), తేజస్వి యాదవ్ (ఆర్‌జేడీ), జమ్ముకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా, జార?ండ్ సీఎం హేమంత్ సోరెన్, శివసేన (యూబీటీ) నేత ఉద్ధవ్ ఠాక్రే తదితరులు ఉన్నారు. కాగా, శనివారం రోజు రాహుల్ గాంధీ సంచలన కామెంట్స్ చేశారు. కర్ణాటకలోని ఒక లోక్‌సభ స్థానంలో మొత్తం 6.50 లక్షల మంది ఓటర్లు ఉండగా, 1.50 లక్షల మంది ఫేక్ అని తమ పార్టీ గుర్తించిందని ఆయన వెల్లడించారు. ఆధారాలు ఉండబట్టే దీనిపై ఇంత ధైర్యంగా మాట్లాడుతున్నానని చెప్పారు.

## ఆదాయపు పన్నుచెల్లిస్తే
# రేషన్ కార్డులు రద్దు
3లో..

# నాగర్ కర్నూల్లో పాగాకు బీఆర్ఎస్ ప్లాన్

- జిల్లా పరిషత్ ,మండల ఎన్నికలు వేదిక

**టి మీడియా, ఆగస్ట్ 3,నాగర్ కర్నూల్:**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లా నాగర్ కర్నూల్లో పాగా వేసేందుకు భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) శతవిధాలా ప్రయత్నిస్తోంది. ఇందుకోసం రాబోయే మండల, జిల్లా పరిషత్ ఎన్నికలను వేదికగా ఎంచుకోవాలని భావిస్తోంది. ఈ మేరకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎర్రవెల్లి ఫామ్‌హౌజ్‌లో ప్రణాళికను రూపొందించారు. దీన్ని అమలు చేయాల్సిన బాధ్యతను వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావులకు అప్పగించారు. సీఎం నుంచి అనేక సవాళ్లు బీఆర్ఎస్‌కు ఎదురవుతున్న క్రమంలో ఆయన సొంత జిల్లాలోనే దెబ్బతీస్తే రాబోయే సాధారణ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు తిరిగి అధికారంలోకి వచ్చే పరిస్థితులు షురూ అవుతాయని బీఆర్ఎస్ అధిష్టానం యోచిస్తున్నట్లు విశ్వసనీయమైన సమాచారం.

### జిల్లా పరిషత్ బరిలో మాజీ ఎమ్మెల్యేలు..?

నాగర్‌కర్నూల్ జిల్లా పరిషత్ పీఠాన్ని కైవసం చేసుకొని సత్తా చాటాలనుకుంటున్న బీఆర్ఎస్ ఆ దిశగా పావులు కదుపుతోంది. ఇటీవల ఎర్రవెల్లి ఫామ్ హౌజ్‌లో జిల్లా ముఖ్యులతో సమావేశం నిర్వహించిన కేసీఆర్.. తన మనోగతాన్ని బయటపెట్టినట్లు సమాచారం. 20 మంది జడ్పీటీసీ సభ్యులున్న నాగర్ కర్నూల్ జిల్లాలో గతంలో బీఆర్ఎస్ ఆ పీఠాన్ని దక్కించుకున్నది. ఆ సమయంలో కూడా అనేక నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. జడ్పీ చైర్మన్ ఎస్సీ జనరల్ రిజర్వ్ అయ్యింది. తెలకపల్లి జడ్పీటీసీ సభ్యురాలు పద్మావతి జడ్పీ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించగా ముగ్గురు పిల్లలు ఉన్న కేసులో కోర్టు తీర్పు ఆమెకు వ్యతిరేకంగా రావడంతో పదవి నుంచి తప్పుకోవాల్సి వచ్చింది. ఈ క్రమంలో జడ్చర్ల నియోజకవర్గం ఊర్కొండ నుంచి ప్రాతినిధ్యం వహించిన శాంతకుమారికి జడ్పీ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించే అవకాశం దక్కింది. అప్పటికే ఆ పదవిని ఆశించిన ఎంపీ రాములు కుమారుడు భరత్‌కు అవకాశం ఇవ్వకపోవడం కారు పార్టీని కుదిపేసింది. చివరకు అప్పటి ఎంపీ రాములు, ఆయన కుమారుడు భరత్ ప్రసాద్ బీఆర్ఎస్‌ను వీడి బీజేపీలో చేరిన విషయం తెలిసిందే. ఆ తర్వాతి క్రమంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం బీఆర్ఎస్‌ను వీడి అనేక మంది జడ్పీటీసీలు జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీసింగ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ గూటికి చేరారు. అవిశ్వాసాన్ని ప్రకటించి జడ్పీ చైర్మన్ శాంతకుమారిని తొలగించే అవకాశం ఉన్నా మరో ఎస్సీ జడ్పీటీసీ లేకపోవడం కారణంగా శాంతకుమారి ఆమె పదవీ కాలాన్ని పూర్తి చేయగలిగారు. ఇదిలా ఉండగా చైర్మన్ రిజర్వేషన్‌ను బట్టి మాజీ ఎమ్మెల్యేలు మర్రి జనార్ధన్రెడ్డి, జైపాల్ యాదవ్, గువ్వల బాలరాజు పోటీచేసే అవకాశం ఉంది.

### కాంగ్రెస్ దారి ఎటు?

జిల్లా పరిషత్‌ను కైవసం చేసుకోవడానికి భారత రాష్ట్ర సమితి వ్యూహాత్మకంగా పావులు కదుపుతుండగా కాంగ్రెస్ పార్టీ ఇప్పటికీ ఓ నిర్ణయానికి రాలేదు. రిజర్వేషన్లు జిల్లా పరిషత్ చైర్మన్ పదవికి ఏ వర్గానికి అనుకూలంగా వస్తాయి, ఎవరిని ముందు వరుసలో ఉంచి ఎన్నికలను ఎదుర్కోవాలనే అంశంలో ఇతమిద్ధమైన నిర్ణయానికి రాకపోవడం పట్ల కాంగ్రెస్ పార్టీకి అనుకూలమైన అన్ని వర్గాల్లో అనిశ్చితి నెలకొన్నది. జడ్పీ చైర్మన్ పదవిని బీసీలకు రిజర్వ్ చేస్తే జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీ సింగ్, పెద్దకొత్తపల్లి మాజీ ఎంపీపీ ప్రతాప్ గౌడ్‌ల పేర్లు ప్రధానంగా వినిపిస్తున్నాయి. ఈ మేరకు ఇటీవల మాజీ జడ్పీటీసీలు, ఎంపీటీసీలతో డీసీసీ అధ్యక్షుడు వంశీకృష్ణ ఇటీవల సమావేశం మాత్రం నిర్వహించారు.

# గ్రానైట్ క్వారీలో ప్రమాదం

- ఆరుగురు మృతి

**టి మీడియా, ఆగస్ట్ 3, బాపట్ల:**



జిల్లాలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. జిల్లాలోని బల్లికురవ సమీపంలోని సత్యక్రిష్ణ గ్రానైట్ క్వారీలో ప్రమాదం జరిగింది. గ్రానైట్ క్వారీ అంచు విరిగిపడి ఆరుగురు మృతి చెందారు. ప్రమాద సమయంలో క్వారీలో పనిచేస్తున్న 16 మంది కార్మికులు ఉన్నారు. మృతులు ఒడిశా వాసులుగా ప్రాథమికంగా గుర్తించారు. ఘటనాస్థలిలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.ఇప్పటి వరకు 4 మృత దేహాలను వెలికి తీశారు. తీవ్రంగా గాయపడిన మరో 8 మంది కార్మికులను మెరుగైన వైద్యం కోసం నరసరావుపేట ఆసుపత్రికి తరలించారు. వారిలో పలువురి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని వైద్యులు తెలిపారు. క్వారీ యాజమాన్యం భద్రతా చర్యలు చేపట్టలేదని అధికారులు భావిస్తున్నారు. క్వారీ ప్రమాద ఘటనపై బాపట్ల జిల్లా కలెక్టర్, ఎస్పీ స్థానిక అధికారులతో మాట్లాడారు. సహాయక చర్యలు వేగవంతం సూచించారు

### సీఎం చంద్రబాబు విచారం

బాపట్ల జిల్లా బల్లికురవ క్వారీలో జరిగిన ప్రమాద ఘటనపై సీఎం చంద్రబాబు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. క్వారీలో పనులు చేస్తున్న కార్మికులపై రాళ్లు పడడంతో మృతి చెందారు. ప్రమాదంలో కార్మికులు ప్రాణాలు కోల్పోవడంపై సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదంపై సీఎం చంద్రబాబు అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని, ఘటనపై విచారణ జరపాలని ఆదేశించారు. గ్రానైట్ క్వారీలో పలువురు కార్మికులు దుర్మరణం పాలవడం తనని తీవ్రంగా కలచివేసిందని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. ప్రమాదంలో రోజువారీ కూలీలు మృతిచెందడం బాధాకరమన్నారు. గాయపడిన వారికి అవసరమైన వైద్యసాయం అందించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. మృతుల కుటుంబ సభ్యులకు లోకేశ్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు .అదేవిధంగా ఈ ప్రమాదంపై మంత్రులు కొల్లు రవీంద్ర, అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవికూమార్ స్పందించారు. మృతుల కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నిబంధనల మేరకు భద్రతా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.

# కాలువలోకి దూసుకెళ్లిన వాహనం..

## బలైపోయిన 11 మంది, డ్రైవర్ సేఫ్

**టి మీడియా, ఆగస్ట్ 3,గోండా :**

ఉత్తరప్రదేశ్‌లోని గోండా జిల్లాలో జరిగిన హృదయవిదారక ప్రమాదం అందరినీకలచివేస్తుంది. పృథ్వీనాథ్ ఆలయాన్ని సందర్శించేందుకు బొలెరో కారులో బయలుదేరిన 15 మంది ప్రయాణికులు, ఊహించని విధంగా ఘోర దుర్ఘటనకు గురయ్యారు. భారీ వర్షాల మధ్య, ఇటియాథోక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బెల్వా బహుతా రెహ్రా మోడ్ సమీపంలో కారు అదుపు తప్పి సరయు కాలువలో దూసుకెళ్లింది. ఈ ఘోర ప్రమాదంలో 11 మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు.





**డ్రైవర్ మాత్రం**

మృతులు మోతీగంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సిహాగావ్ నివాసితులు. వీరిలో ఐదుగురు మహిళలు, ఆరుగురు పురుషులు ఉన్నారు. బీనా (35), కాజల్ (22), మహక్ (12), దుర్గేష్, నందిని, అంకిత్, శుభ్, సంజు వర్మ, అంజు, సౌమ్య వంటి వారు ఈ ప్రమాదంలో మరణించారు. ఎక్కువ మంది ఒకే కుటుంబానికి చెందినవారు కావడం ఈ దుర్ఘటనను మరింత విషాదకరంగా మార్చింది. డ్రైవర్ మాత్రం ప్రాణాలతో బయటపడ్డాడు.

**డోరు తెరుచుకోక పోవడంతో..**

స్థానికులు చెప్పిన ప్రకారం, కారు డోరు తెరుచుకోక పోవడంతో ప్రయాణికులు బయటకు రాలేకపోయారు. లోపల ఉన్నవారు తమ ప్రాణాల కోసం వేడుకున్నా, కారు అద్దాలు పగలగొట్టి కొందరిని రక్షించే ప్రయత్నం జరిగినప్పటికీ, చాలా మందిని కాపాడలేకపోయారు. ఈ ఘటన స్థానికులను తీవ్ర ఆవేదనకు గురిచేసింది.

**స్పందించిన సీఎం**

ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఈ ఘటన గురించి తెలుసుకుని, మృతుల కుటుంబాలకు తన సానుభూతిని తెలియజేశారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల ఆర్థిక సహాయం ఇవ్వాలని ఆదేశించారు. గాయపడిన వారిని వెంటనే ఆసుపత్రికి తరలించి, సరైన వైద్య సహాయం అందించాలని జిల్లా అధికారులకు సూచించారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారుఈ దుర్ఘటన రోడ్డు భద్రతపై మరోసారి ఆలోచించేలా చేస్తోంది. భారీ వర్షాల సమయంలో రోడ్లు జారుడుగా మారడం, వాహనాల అదుపు కోల్పోవడం వంటి సమస్యలు ఇలాంటి విషాదాలకు దారితీస్తున్నాయి. ఈ ఘటన బాధిత కుటుంబాలకు మాత్రమే కాక, అనేక మందికి ఒక హెచ్చరికలా మారింది.

# అమెరికా జైలులో తెలంగాణ యువకుడి ఆత్మహత్య

**టి మీడియా, ఆగస్ట్ 3,జనగామ :**



అమెరికాలోని జైలులో తెలంగాణ యువకుడు ఆత్మహత్య చేసుకున్నారు. బాలికలపై లైంగిక వేధింపులు, అశ్లీల వీడియోల కేసులో 35 ఏళ్ల జైలుశిక్షపడిన ఆయన ఆందోళనతో జైలులోనే ఉరివేసుకున్నారు. మృతదేహాన్ని అప్పగించేందుకు అమెరికా అధికారులు నిరాకరించడంతో.. అక్కడే అంత్యక్రియలు పూర్తి చేశారు. గత నెల 26న జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. జనగామ జిల్లా లింగాలఘణపురం మండలం నెల్లుట్లకు చెందిన కుర్రెముల సాయికుమార్ (31) పదేళ్లుగా అమెరికాలోని ఒక్లహోమాలోని ఎడ్మండ్ లో ఉంటున్నారు. రెండేళ్ల క్రితం అక్కడే ఉద్యోగం చేస్తున్న బంధువుల అమ్మాయిని ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. సోషల్ మీడియా మెసేజింగ్ యాప్ 'స్నాప్‌చాట్' ద్వారా బాలికలతో పరిచయం పెంచుకుని, వారిపై లైంగిక వేధింపులకు పాల్పడారని, ఆ బాలికల అశ్లీల వీడియోల (చైల్డ్ పోర్నోగ్రఫీ)ను ఇతరులకు పంపారని ఆయనపై కేసునమోదైంది. స్నాప్‌చాట్‌లో ఆ వీడియోలు షేర్ అవుతున్న ఖాతా ఐపీ (ఇంటర్నెట్ ప్రొటోకాల్) అడ్రస్ ఆధారంగా అమెరికా దర్యాప్తు అధికారులు సాయికుమార్ ను అరెస్టు చేశారు. కరోనా లాక్‌డౌన్ సమయంలో.. స్నాప్‌చాట్‌లో తాను 13-15 ఏళ్ల బాలుడని నమ్మిస్తూ 18 మంది అమెరికా బాలికలతో చాటింగ్ చేసి, మభ్యపెట్టి.. వారి నుంచి నగ్న, అశ్లీల వీడియోలు సేకరించారని గుర్తించారు. నిరాకరించిన బాలికలను, వారి కుటుంబసభ్యులను చంపేస్తామని, అశ్లీల ఫొటోలు, వీడియోలు బయటపెడతానని బెదిరించాడని తేల్చారు. ఈ మేరకు కోర్టులో చార్జిషీట్ వేశారు. విచారణలో ముగ్గురు బాలికలతో నేరపూరితంగా ప్రవర్తించినట్లుగా సాయికుమార్ అంగీకరించి, తనకు తక్కువ శిక్ష వేయాలని న్యాయమూర్తిని అభ్యర్థించారు. బాలికలపై వేధింపులు, చైల్డ్ పోర్నోగ్రఫీని అత్యంత తీవ్రమైన నేరం గా పరిగణిస్తూ.. న్యాయమూర్తి చార్లెస్ గుడ్విన్ సాయికుమార్‌కు 35 ఏళ్ల (420 నెలలు) జైలుశిక్ష విధిస్తూ ఈ ఏడాది మార్చి 27న తీర్పు ఇచ్చారు. దీంతో మానసిక వేదనకు గురైన సాయికుమార్.. గత నెల 26న జైలులో ఉరివేసుకున్నారు. సాయికుమార్ వ్యక్తిగతంగా చాలా మంచివాడేనని, అమెరికాలో ఇలాంటి దారుణానికి పాల్పడ్డాడంటే నమ్మలేకపోతున్నామని నెల్లుట్ల గ్రామస్తులు అంటున్నారు.

## వారి జ్ఞానానికి నా జోహార్లు

- ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి

**టి మీడియా, ఆగస్ట్ 3,హైదరాబాద్ :**




నా ఉద్యమ ప్రస్థానానికి సంబంధించి వారికి ఉన్న జ్ఞానానికి నా జోహార్లు అని సూర్యాపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి పేర్కొన్నారు. కేసీఆర్‌కు బద్ధ శత్రువులుగా ఉన్న వాళ్ళు, బీఆర్ఎస్ పార్టీని ఖతం చేయాలని చూస్తున్న రేవంత్ రెడ్డి, రాధాకృష్ణ ఏం మాట్లాడుతున్నారో వారు అదే మాట్లాడుతున్నారు అని జగదీశ్ రెడ్డి పేర్కొన్నారు. కవిత ఉపయోగించిన పదాలను రేవంత్ రెడ్డి, రాధాకృష్ణ ఉపయోగించారు. వాళ్ళు ఉపయోగించిన పదాలను కవిత వల్లెవేస్తున్నారు. నల్గొండ జిల్లాలో 25 ఏళ్లల్లో జరిగిన ఉద్యమాలకు, గెలుపుకు నేను భాధ్యత అయితే ఓటమికి నేను భాధ్యుడను. పార్టీ అంతిమంగా ఫైనల్. వ్యక్తులుగా ఏదో చేస్తామని అంటే వారి భ్రమ. కొంతమంది ఏదో చేస్తామని ఊహించుకుంటున్నారు అని జగదీశ్ రెడ్డి తెలిపారు. నేను పార్టీకి సైనికుడిని. నేను కేసీఆర్‌ను ఈ మధ్య కాలంలో 50సార్లు కలిశాను. వారి గురించి చర్చ రాలేదని నేను చెప్పాను. వారి గురించి మాట్లాడటం వృధా అని చెప్పాను అంతే. కేసీఆర్‌తో బనకచర్ల, వ్యవసాయ రంగానికి సంబంధించిన అంశంపైనే చర్చించాము. కేసీఆర్ లేకపోతే ఎవరం లేము. అందులో ఎలాంటి సందేహం లేదు. నేను చావుతప్పి కన్నులొట్టబోయినట్లు గెలిచిన.. కానీ కొంతమంది గెలవలేదు కదా. కవితపై తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలు నా దృష్టికి రాలేదు. నేను చూడలేదు నేను చూసిఉంటే స్పందించేవాడిని అని జగదీశ్ రెడ్డి పేర్కొన్నారు.

# అంగడి సరకుగా పసికూనలు

- శిశువిహార్ ఒడికి చేరుతున్న బాలలు
- కన్నవారిని గుర్తించి అప్పగించటమే సవాలు

**టి మీడియా, ఆగస్ట్ 3, హైదరాబాద్ బ్యూరో :**

జీవితంలో తెలియక వేసిన తప్పటడుగులు, ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్య సమస్యలు కారణాలేవైనా పసికూనలు అమ్మఒడికి దూరమవుతున్నారు. దళారుల చేతిలో అంగడి సరకుగా మారిపోతున్నారు. ఆడ, మగ కొనేవారి స్థోమత అవకాశానికి తగినట్టుగా మార్కెట్?లో అమ్మేస్తున్నారు. పోలీసులకు పట్టుబడిన సందర్భాల్లో ఆ చిన్నారులను శిశువిహార్‌కు తరలిస్తున్నారు. అప్పటి వరకు జన్మను ఇవ్వకపోయినా పెంచిన తల్లులు బిడ్డపై మమకారం చంపుకోలేక విలవిల్లాడుతున్నారు. అటు కన్న వారు, ఇటు పెంచుకుందామని దగ్గరకు తీసుకున్న బంధాలు దూరమై అనాథలుగా మారుతున్నారు.

**అంతర్రాష్ట్ర శిశువిక్రయాల ముఠా :**

సికింద్రాబాద్‌లోని యూనివర్సల్ సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ సరోగసీ ముసుగులో సాగించిన అక్రమ దందాలు ఒక్కొక్కటిగా మెల్లగా వెలుగుచూస్తున్నాయి. అద్దె గర్భంతో రక్తం పంచుకున్న బిడ్డలను ఇస్తానంటూ ఆసుపత్రికి వచ్చే ప్రతి 100 మందిలో 80 మందికి దళారుల నుంచి కొనుగోలు చేసిన పిల్లల్నే ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ ఏడాది రాచకొండ కమిషనరేట్? పోలీసులు అంతర్రాష్ట్ర శిశువిక్రయాల ముఠాను పట్టుకుని అరెస్ట్ చేశారు.

**దత్తత ప్రక్రియ ఆలస్యమవుతుందనే**

సుమారు 10 మందికి పైగా చిన్నారుల్ని స్వాధీనం చేసుకొని శిశువిహార్‌కు పంపారు. వారిని తాము దత్తత తీసుకున్నామంటూ ఎంతో మంది తల్లులు రోజులు తరబడి నగరంలో పడిగాపులు కాశారు. చట్టప్రకారం దత్తత ప్రక్రియ ఆలస్యమవుతుందనే ఆలోచనతో సంతానలేమితో ఇబ్బందిపడుతున్న కొందరు దంపతులు ప్రైవేటు ఆసుపత్రులను, దళారులను నమ్మి ఆశ్రయిస్తున్నారు. ప్రస్తుతం శిశువిహార్‌లో ఏకంగా 140 మందికి పైగా చిన్నారులున్నారు.



**పిలుపు కోసం అడ్డదారులు**

నగరంలో ఏటా 20 నుంచి 30కు పైగా పిల్లల విక్రయాలు, అపహరణ కేసులు నమోదవుతున్నాయి. నలుగురు ఆడపిల్లలు కావటంతో మగ సంతానం కోసం ఓ తండ్రి ఫుట్‌పాత్‌పై తల్లి ఒడి నుంచి బిడ్డను ఎత్తుకెళ్లి వదిలేశాడు. అఫ్జల్‌గంజ్ సమీపంలో మరో వ్యక్తి పిల్లాడికి తినుబండారాలు ఆశచూపి ఎత్తుకెళ్లాడు. పిల్లల్లేని వారికి అమ్మి సొమ్ము చేసుకోవాలని ముందస్తుగా పథకం వేశాడు. పోలీసులు సీసీ కెమెరాల్లో నిందితుడిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. పిల్లలు పుట్టకపోతే భర్తకు వేరే పెళ్లిచేస్తానంటూ అత్తింటివారు బెదిరించటంతో గర్భవతినంటూ ఓ మహిళ వారికి అబద్ధం చెప్పింది. కాన్పు కోసం పుట్టింటికి వెళుతున్నట్టు కర్ణాటక నుంచి నగరానికి చేరింది. దాన్ని నిజం చేయడానికి ఏకంగా ఓ పిల్లాడ్ని కిడ్నాప్ చేసింది.

**శిశువిక్రయ కేసుల్లో**

ఆసుపత్రులు, దళారుల డబ్బు ఆశతో ఇతర రాష్ట్రాల నుంచి శిశువులను తీసుకొచ్చి అమ్ముతుంటారు. ఆ సమయంలో పట్టుబడిన పిల్లల్ని ప్రభుత్వ ఆధ్వర్యంలోని శిశువిహార్‌లో ఉంచుతారు. ఆ పిల్లల అసలు తల్లిదండ్రులను గుర్తించి అప్పగించటం ఇప్పుడు మరీ క్లిష్టంగా మారుతోంది. పిల్లల్ని తీసుకొచ్చిన దళారులు ఫోన్లు స్విచ్ఛాఫ్ చేసి అజ్ఞాతంలోకి వెళ్తుండటంతో ఈ సమస్య ఏర్పడుతుంది. మరికొందరైతే ఏకంగా పేరు, చిరునామా మార్చుకొని వేరే చోటికి వెళ్లిపోతున్నారు. దీంతో ఆ పిల్లల్ని ఎవరి వద్ద కొనుగోలు చేశారో, కుటుంబ సభ్యులెవరనేది అంచనా వేయటం కష్టమంటూ ఒక పోలీసు అధికారి తెలిపారు. డీఎన్‌ఏ పరీక్షలో నిర్ధారణ అయితేనే ఆ బిడ్డల్ని వారి తల్లిదండ్రులకు జాగ్రత్తగా అప్పగిస్తున్నారు. అప్పటి వరకూ శిశువిహార్ కేంద్రంలోనే సంరక్షణ బాధ్యతలు చూస్తున్నారు.

## బీఆర్ఎస్ ఓటమికి కారణమైన లిల్లీపుట్ నేత నాపై మాట్లాడతారా'


**టి మీడియా, ఆగస్ట్ 3, హైదరాబాద్ బ్యూరో:**



బీఆర్ఎస్‌లోని పెద్ద నాయకులే తనపై అనుచిత వ్యాఖ్యలు చేసేలా ప్రోత్సహించారని ఎమ్మెల్సీ కవిత సంచలన ఆరోపణలు చేశారు. అందుకే ఇంటి ఆడబిడ్డ మీద వ్యాఖ్యలు చేస్తే బీఆర్?ఎస్? నాయకులు ఎవరూ స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నల్గొండ జిల్లాలో ఒక్కటి మినహా అన్ని సీట్ల ఓటమికి కారణమైన ఓ పెద్ద నాయకుడు తనపై మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ ఎంపీ సీఎం రమేశ్ వ్యాఖ్యలకు, తన లేఖ లీక్ అయ్యేందుకు, బీఆర్?ఎస్?లోని ఇతర పరిణామాలకు సంబంధం ఉందేమోనని అనుమానం వ్యక్తం చేశారు.కాంగ్రెస్?, బీజేపీ పార్టీల నాటకాలు : బీసీల రిజర్వేషన్ల కోసం సోమవారం హైదరాబాద్‌లో 72 గంటల దీక్ష చేసేందుకు ప్రభుత్వాన్ని అనుమతి అడిగితే స్పందన లేదని కవిత అన్నారు. బీసీ బిల్లు అంశంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలు నాటకాలాడుతున్నాయని ఆమె విమర్శించారు. రాష్ట్రపతి దగ్గరున్న బిల్లు విషయంలో సీఎం రేవంత్ రెడ్డి సుప్రీంకోర్టుకు ఎందుకు వెళ్లట్లేదని ప్రశ్నించారు. సోమవారం తలపెట్టే ధర్నాకు ప్రభుత్వం నుంచి అనుమతి రాకపోతే తన నివాసం నుంచైనా దీక్ష కొనసాగిస్తానని ఆమె స్పష్టం చేశారు. మ్యాచ్ ఫిక్సింగ్ చేసే వారే నా వెనుక ప్రభుత్వం ఉంది అంటే ఎలా? అని ప్రశ్నించారు. పార్లమెంట్‌లో కాంగ్రెస్ నేతలు ఎవరూ బీసీ రిజర్వేషన్ల గురించి మాట్లాడట్లేదని తెలిపారు.

## ఎస్ఆర్ కళాశాలకు చెందిన విద్యార్థిని మృతి

**టి మీడియా, ఆగస్ట్ 3,హనుమకొండ:**





నయీమ్ నగర్ ఎస్ ఆర్ జూనియర్ కళాశాలలో ఎం పి సి మొదటి సంవత్సరం చదువుతున్న మంచిర్యాల కు చెందిన మిట్టపల్లి శివాని (16)అనుమానస్పదంగా మృతి చెందడం కలకలం రేపుతోంది%॥% కాగా విద్యార్థిని కుటుంబీకులకు ఎలాంటి సమాచారం అందించకుండానే మృత దేహాన్ని కళాశాల యాజమాన్యం వరంగల్ ఎంజీఎం కి తరలించారు.గుట్టు చప్పుడు కాకుండా మృతదేహాన్ని ఎంజిఎంకు మార్చురీకి తరలించడం పై పలు అనుమానాలు కలుగుతున్నాయి.ఇదిఇలావుంటే మృతురాలు రాసిన సూసైడ్ నోట్ సంఘటన స్థలంలో లభ్యమైంది.కళాశాలలో చేర్చే ముందు ఒక్కసారి ఆలోచించాలని ఆ లేఖలో శివాని తన అవేదన వ్యక్తం చేసింది.

## ఘనంగా స్నేహితుల దినోత్సవం

**టీ మీడియా ,ఆగస్టు 3, పెబ్బేరు:**




పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలో సుభాష్ చౌరస్తా లో ఆదివారం స్నేహితుల దినోత్సవం ఘనంగా జరిగింది. పదో తరగతి 1986-87 బ్యాచ్ స్నేహితులు చిన్న నాటి మిత్రులు, ఒకరినొకరు పలకరించు కొని ఆప్యాత అనురాగలను పంచుకున్నారుఆస్తులు లేని వారు కాదు పేదవారు ఆపదలో అదుకునే స్నేహితులు నిజమైన ప్రేమికులు ప్రతీ వ్యక్తి జీవితంలో స్నేహబంధం ప్రత్యేకమైనదని మనతో రక్త సంబంధం లేకపోయినా మన వెనక బంధువులు ఎవరూ రాకపోయినా మనల్ని వెన్నుతట్టి నడిపించేవారు నిజమైన స్నేహితులు అని పలువురు అన్నారు స్నేహితుల దినోత్సవ సందర్భంగా సుభాష్ చౌరస్తాలో స్నేహితులు కేక్ కట్ చేసి ఆనందం పంచుకున్నారు ఈ కార్యక్రమం లో అక్కి శ్రీనివాస్ గౌడ్ భాను ప్రకాష్ రెడ్డి దయానంద రెడ్డి రామన్ గౌడ్ బుచ్చన్న, లక్ష్మీకాంత్ రెడ్డి, రామ్ చందర్, ఈశ్వరయ్య గౌడ్, గోవర్ధన్, అబ్దుల్ హుస్సేన్, జానకి రాములు, కృష్ణయ్య గౌడ్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్నేహితుల దినోత్సవం

**టి మీడియా, ఆగస్ట్ 3,ఓదెల :**



పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం కొలనూరు గ్రామంలో స్నేహితుల దినోత్సవాన్ని ఆదివారం యువకులు ఘనంగా నిర్వహించుకున్నారు. గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద కేక్ కట్ చేసుకుని స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ స్నేహానికి ఉన్న గొప్పతనాన్ని పేర్కొన్నారు. స్నేహం విలువైనది, వెల కట్టలేనిది, స్నేహానికి మించిన అదృష్టం మరోటి లేదన్నారు.నిస్వార్థంగా సహాయం అందించే వారే నిజమైన స్నేహితులని తెలిపారు. స్నేహానికన్నా లోకాన లేదు మిన్న అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘ రాష్ట్ర నాయకుడు మాటూరి రత్నం ఆధ్వర్యంలో జరగగా, నాయకులు బైరి రవి గౌడ్, దొడ్డే శంకర్, సాతూరి అనిల్, జీదుల పాపయ్య, మద్దెల శ్రీనివాస్, మాటూరి నర్సయ్య, కొల్లూరి రాజేశం, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## నైట్ డ్యూటీకి వెళ్లిన భర్త

- రక్తమడుగులో భార్య, ఇద్దరు పిల్లలు

**టి మీడియా, ఆగస్ట్ 3,కాకినాడ:**



జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. అభం శుభం తెలియని ఇద్దరు చిన్నారులతో పాటు తల్లిని అత్యంత పాశవికంగా హతమార్చారు దుండగులు. సామర్లకోట పరిధి సీతారామ కాలనీలో దారుణం జరిగింది. తల్లితోపాటు ఇద్దరు కుమార్తెలు హత్యకు గురయ్యారు. ఇంట్లో నిద్రిస్తున్న వారిపై గుర్తు తెలియని వ్యక్తులు తలలు పగులగొట్టి హతమార్చారు. ఈ ఘటనకు సంబంధించి సమాచారం అందుకున్న పోలీసులు స్పాట్‌కు చేరుకుని దర్యాప్తు చేపట్టారు.సీతారామకాలనీలో ప్రసాద్, మాధురి అనే దంపతులు.. వారి ఇద్దరు కుమార్తెలతో కలిసి నివాసం ఉంటున్నారు. ప్రసాద్ స్థానికంగా ఉన్న ఒక పరిశ్రమలో వాహనం డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. గత రాత్రి డ్యూటీ ఉందని ఇంటి నుంచి వెళ్లిపోయాడు. ఆదివారం(ఆగస్టు 3) ఉదయం విధులు ముగించుకుని ఇంటికి వచ్చి చూసే సరికి భార్య, ఇద్దరు కుమార్తెలు రక్తపు మడుగులో పడి ఉన్నారని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసి ముగ్గురి చంపి ఉంటారని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.ప్రసాద్ ఇచ్చిన సమాచారం మేరకు సంఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. మృతులను మాధురి (30), ఆమె బిడ్డలు పుష్పకుమారి (5), జెస్సిలోవ (5)గా గుర్తించారు. ముగ్గురి తలలపై బలంగా మోది హత్య చేసి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. ముగ్గురి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఘటనా స్థలిని కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ పరిశీలించారు. ప్రసాద్‌ను పోలీసులు స్టేషన్‌కు తీసుకెళ్లి విచారిస్తున్నారు. దోషులను త్వరలోనే అరెస్టు చేస్తామని ఎస్పీ తెలిపారు. ప్రశాంతంగా ఉండే సీతారామ కాలనీలో ఒకేసారిగా తల్లీకూతుళ్ల హత్య స్థానికంగా తీవ్ర కలకలం సృష్టించింది.

## కోల్ బెల్టులో ఫ్రెండ్షిప్ డే వేడుకలు

- శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే

**టి మీడియా,ఆగస్టు 3,రామగుండం ప్రతినిధి:**



కోల్ సిటీ, ఆగస్టు 3: స్నేహితుల దినోత్సవం పురస్కరించుకొని గోదావరిఖని నగరంలో వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. బాల్య మిత్రులు అంతా ఒకచోట కలిసి కేక్ లు కట్ చేసి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలకు, నియోజక వర్గ ప్రజలకు స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్నేహబంధం ఎంతో విలువైనదనీ, మంచి స్నేహితులను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఒక్కసారి స్నేహం వీడితే మళ్లీ బలపడటం కష్టమని పేర్కొన్నారు. విజయమ్మ జీవిత భాగస్వామిగానే గాకుండా ఒక మంచి స్నేహితురాలిగా తన రాజకీయ ఎదుగుదలకు ప్రోత్సాహం అందించేదని గుర్తు చేసుకున్నారు. ఆమె జ్ఞాపకాలే నాకు కొండంత బలమని పేర్కొన్నారు. పదవులు ముఖ్యం కాదని.. ప్రజలతో ఉన్న స్నేహమే నాకు ప్రధానమని పేర్కొన్నారు. అలాగే స్థానిక ఫైవింక్లయిన్ చౌరస్తాలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బొడ్డు రవీందర్ ఆధ్వర్యంలో డివిజన్ ప్రజల సమక్షంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు.ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ తమ డివిజన్ ప్రజలు స్నేహితుడి కంటే ఎక్కువగా తనకు వెన్నంటి ఉండటం అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. స్నేహమంటే విలాసాలకు, విందులకే పరిమితం కావద్దని కష్టాలు, కన్నీళ్లలో కూడా తోడు ఉండేవారే నిజమైన స్నేహితులని పేర్కొన్నారు. ఇక్కడ మేకల నవీన్, రాసమల్ల విజయేందర్, నిమ్మతి వేణు, రాజు, ఎర్రోళ్ల రాజు, శ్రీకాంత్, పోరండ్ల నారాయణ, ఆకుతోట ఉమ్మయ్య, గుండెబోయిన శ్రీనివాస్, మద్దెల లక్ష్మణ్, సురేష్, హరీష్, మహేందర్ రెడ్డి, హనుమాన్, బండారి మొగిలి, జనార్ధన్, సంపత్, కాశ్మీర్, శివ, శనిగరపు అనంత్ తదితరులు పాల్గొన్నారు. అలాగే నగరంలోని పలు చోట్ల యువతీ యువకులు, పూర్వ విద్యార్థులు ఆనందోత్సహాలతో వేడుకలు జరుపుకున్నారు. ఒకరికొకరు పరస్పరం చేతులకు ఫ్రెండ్ షిప్ డే గుర్తుగా బ్యాండ్లను కట్టుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## వైద్య,విద్య రంగాలకు పెద్దపీట

- మంత్రి వివేక్ వెంకటస్వామి

**టీ మీడియా ,ఆగస్టు 3,మంచిర్యాలబ్యూరో:**



విద్య వైద్య రంగాల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని రాష్ట్ర కార్మిక గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. ఆదివారం పట్టణంలోని కాకతీయ కాలనీలో ఆధునికరించిన మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల భవనాన్ని కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి మంత్రి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమం లో రేషన్ కార్డులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా మంత్రి వివేక్,మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చదువుకోవాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి రూ"200 కోట్లు వెచ్చించి ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను నిర్వహిస్తుందన్నారు. నియోజకవర్గంలో రూ "500 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టమన్నారు. దీనిలో భాగంగా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడు తూ... అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామన్నారు ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా డిజిపి భాస్కర్ డీఈఓ యాదయ్య, తాసిల్దార్ సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆరు బంగారు పతకాలు సాధించిన భార్గవి

**టీ మీడియా ,ఆగస్టు 3, వనపర్తి ప్రతినిధి:**



శ్రీ జిష్ణు దేవ్ వర్మ గవర్నర్ ఆఫ్ తెలంగాణ, చాన్సలర్ ఆఫ్ యూనివర్సిటీ చేతుల మీదుగా వనపర్తి విద్యార్థికి 6 బంగారు పతకాలు. అదివారం ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ లో జరిగిన 55 కాన్వకేషన్ లో భాగంగా వనపర్తి పట్టణానానికి చెందిన జి. యాదగిరి చారి,విజయ హైమావతి దంపతులకు చెందిన జి. భార్గవి చారి యూనివర్సిటీ కి సంబంధించిన ఓవరాల్ క్యాటగిరి భాగంలో 4 గోల్డ్ మెడల్స్, ఫామ్ మిషనరీ,ఫుడ్ ప్రాసెసింగ్ వంటి 2 డిపార్మెంట్ లో 2 గోల్డ్ మెడల్స్ సాధించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మాట్లాడుతూ రైతు అంటే దేశానికి వెన్నెముక అదే వ్యవసాయం అంటే గుండె లాంటిది. అలాంటిది నిరంతరం కొనసాగాలి అంటే విద్యార్థిని, విద్యార్థులు కొత్త కొత్త విషయాలతో నూతన ఆలోచన పరిశోధన విధానంతో రాణిస్తే దేశం మరింత అభివృద్ధి చెందుతుంది.అంతే కాకుండా పప్పులు, చెరుకు , గోధుమలు, వంటి పంటల్లో ప్రపంచం లో దేశం ముందంజ లో ఉందని ఆహార భద్రత లో పెద్ద పెద్ద విజయాలు సాధించిన ఘనత మనది.డిజిటల్ వ్యవసాయం, ఆర్టిఫిషియల్, రోబోటిక్, వంటి ఆధునిక టెక్నాలజీ తో ముందరికి వెళ్ళి విద్యార్థులు రైతులకు ఏజీ హబ్ లాంటి కార్యక్రమాలు నిర్వహించి మరింత అవగాహన కల్పించాలని రైతుల అవసరం సమాజానికి ఎంతో అవసరం అని ప్రతి గింజ లో వారి కష్టాన్ని మనం గుర్తుకు తెచ్చుకొని నెమరేసుకోవాలనిఅంతే కాకుండా వ్యవసాయం పొలాల్లో మాత్రమే కాకుండా ఇన్నోవేషన్,డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ అగ్రి- పెన్యూర్ షిప్ తో భవిష్యత్తు లో పెద్ద అవకాశాలు ఉన్నాయని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది.ముఖ్యంగా గ్రీన్ రెవల్యూషన్ తండ్రి ఎంఎస్. స్వామినాథన్ శత జయంతి సంవత్సరం రోజే ఈ సంవత్సరం పట్టాలు, మెడల్స్ అందుకున్న వారందరికీ శుభాకాంక్షలు తెలపడం జరిగింది.ఒకే సంవత్సరం 6 గోల్డ్ మెడల్స్ సాధించిన మన భార్గవి ప్రత్యేక అభినందనలు పొందడం జరిగింది.ఇలాంటి గొప్ప విజయం వెనక ఉన్న తల్లిదండ్రులకు నా ప్రత్యేక అభినందనలు తెలుపడం జరిగింది.ఈ కార్యక్రమంలో డాక్టర్ మంగి లాల్ జాట్ ( డైరెక్టర్ అఫ్ జెనరల్ ఐసిఎఅర్ డిల్లీ) , వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య, తదితర యూనివర్సిటీ ప్రముఖులు, యాజమాన్యం, విద్యార్థి విద్యార్థులు తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ కి నివాళి

**టి మీడియా, ఆగస్టు 3,పినపాక ప్రతినిధి:** అశ్వాపురం మండలంలోని చింతిర్యాల మాజీ సర్పంచ్ కల్లూరి లక్ష్మీనారాయణ దశదిన కర్మలను ఆదివారం మృతుడి స్వగ్రామం కట్టంవారిగూడెంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పినపాక మాజీ శాసనసభ్యుడు రేగా కాంతారావు హాజరై, మృతుడి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్, వెన్న అశోక్ కుమార్, పున్నారావు, తాటి పూజిత, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.





## ఆనందోత్సవాలతో స్నేహితుల దినోత్సవం

**టీ మీడియా,ఆగష్టు 3, రామగుండం ప్రతినిధి :**గోదావరిఖనిలో స్నేహితుల దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. కన్నుల పండువగా,ఆనందోత్సాహాలతో నిర్వహించారు.కేక్ లను కట్ చేసి సంబరం నిర్వహించారు.ఒకరికి ఒకరు ఫ్రెండ్ షిప్ డే శుభాకాంక్షలు తెలుపుకుంటూ అత్మీయంగా ఈ వేడుకను జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో చిన్ననాటి మిత్రులు అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ రాష్ట్ర సభ్యుడు జనగామ తిరుపతి,ఐ ఎన్ టి యు సి పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రాచకొండ కోటేశ్వరరావు, రామ్ శంకర్,తమ్మిశెట్టి సంపత్,తూడి సురేష్,తాండ్ర సధానందం,సంపత్ రెడ్డి,గట్టు సురేష్,గుత్తికొండ తిరుపతి,దాసరి ఓదెలు,పెట్టెం రాములు,పసుల అశోక్,తదితరులు పాల్గొన్నారు.



## ప్రమాదాలు జరిగిన పట్టించుకోనిధికారులు

**టీ మీడియా ఆగష్టు 3:ఎండపల్లి:** మండలం లోని చర్లపల్లి,చెందోలి గ్రామాల మధ్యలో చర్లపల్లి శివారు రైతు వేదిక భవనం దగ్గర రొడ్డు పెద్ద గుంతలు ఎర్పడి తరుచు ప్రమాదాలు జరుగుతున్నాయి.శనివారం రోజున ద్విచక్ర వాహనదారులు గుంతలో పడి సల్ప గాయలతో ప్రమాదం జరిగింది. ఈ రహదారి ధర్మారం నుండి జగిత్యాల వరకు నిత్యం ఎన్నో వాహనాలు వెళు ఉంటాయి.గతంలో ఇలాంటివి ఎన్నొ ప్రమాదాలు జరిగి మృతి చెందిన సంఘటనలు ఎన్నో వున్నాయి.అధికారులు చూసి చూడనట్టు వ్యవహారిస్తూ వాహనదారులకు ప్రమాదకారకులుగా అవుతున్నారు అని రొడ్డురవాణా శాఖ అధికారులు తక్షణమే స్పందించి రొడ్డు మరమ్మత్తులు చేపించి వాహనాదరుల ప్రాణాలను కాపాడాలని ప్రయాణికులు కోరుతున్నారు.



## బోనాలు సమర్పించిన మహిళలు

**టీ మీడియా, ఆగస్టు 03, సింగరేణి (కారేపల్లి):** మండల పరిధిలోని లింగం బంజర, కారేపల్లి క్రాస్ రోడ్ (రామలింగాపురం )గ్రామాల్లో ఆదివారం గ్రామదేవతలైన ముత్యాలమ్మ తల్లికి మహిళలు బోనాలు సమర్పించుకున్నారు. ముందుగా కారేపల్లి క్రాస్ రోడ్డులోని ఎర్రమ్మ తల్లి వద్ద పూజలు చేసిన మహిళలు లింగం బంజర లోని గ్రామంలో నాభిశీల వద్ద రెండు గ్రామాలకు చెందిన మహిళలు పూజలు నిర్వహించి ప్రదర్శనగా ముత్యాలమ్మ గుడి వద్దకు చేరుకొని అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామదేవతలకు గ్రామస్తులు మొక్కిన మొక్కులు చెల్లించుకున్నారు.ఈకార్యక్రమంలో గ్రామస్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



## మార్కెట్ చైర్మన్ కు ఘన సన్మానం

**టీ మీడియా, అక్టోబర్ 3, ఆత్మకూరు :**ఆత్మకూర్ మార్కెట్ యార్డు కమిటీ నూతన చైర్మన్గా బాధ్యతలు చేపట్టిన ఎండి రహమతుల్లా ని మాజీ వార్డు సభ్యులు గడ్డమీది శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించడం జరిగింది ఈ సందర్భంగా రహమతుల్లా కు పూలమాలలు శాలువాలతో సత్కరించి ఆత్మకూరు మార్కెట్ యార్డు అభివృద్ధికి కృషి చేయాలని అలాగే రైతులకు చేదోడు వాదోడుగా నిలవాలని మార్కెట్ యార్డు ఎదురుగా కొత్తగా కాంప్లెక్స్ నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గడ్డమీది అశోక్, దామోదర్, సాయి రాఘవ. ప్రభాకర్ రెడ్డి, నరసింహ, రవి, నవీన్, జగదీష్, వాసు, అంజి, దస్తగిరి, ఆర్మీ శివ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ సదస్సు

### -హాజరు కానున్న మందా కృష్ణ మాదిగ

**టీ మీడియా ఆగస్టు 3 కొణిజర్ల:**తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా వృద్ధులు,వికలాంగులకు పెన్షన్లు పెంపు చేస్తామని హామీని వెంటనే అమలు చేయాలని ఈ నెల 13న హైదరాబాదులో జరగబోయే మహాగర్జన వికలాంగులు లక్షలాదిగా హాజరుకావాలని పిలుపులో భాగంగా ఆదివారం కొణిజర్ల మండల కేంద్రంలో వికలాంగుల సన్నాహక సమావేశం స్థానిక ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఇలారపు మురళి, ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి జిల్లా నాయకుడు, కొణిజర్ల మండల ఇన్చార్జి బెల్లంకొండ రవి మాదిగ అధ్యక్షతన నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు,వైరా నియోజకవర్గ ఇన్చార్జి తురుగంటి అంజయ్య మాదిగ హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వికలాంగులకు పెన్షన్లు ఎన్నికల్లో హామీ ఇచ్చి అధికారం చేపట్టిన తర్వాత అటి హామీని అమలుపరచకుండా వికలాంగులను మోసం చేసిందని, తక్షణమే వికలాంగుల పెన్షన్లు పెంచాలా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలనే నినాదంతో ఈ నెల 13న హైదరాబాదులో జరిగే వికలాంగుల మహా గర్జనకు పిలుపునివ్వడం జరిగిందని, ఇట్టి సభకు లక్షలాదిగా వికలాంగుల హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.వికలాంగుల పెన్షన్లు 6000 వేలకు పెంచాలని, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు ఇతర చేయుత పెన్షన్ దారుల పెన్షన్లన్ని 4,000 వేలకు పెంచాలని డిమాండ్ చేస్తూ వికలాంగులు, చేయూత పెన్షన్ దారుల సన్నాహక మహాసభను ఈనెల 8న వైరా నియోజకవర్గ కేంద్రంలో కామిశెట్టి కళ్యాణమండపంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ రానున్నారని తెలిపారు. కావున కొణిజర్ల తదితర మండలాలనుండివందలాదిగా వృద్ధులు,వితంతువులు, వికలాంగులు, ఆసరా,చేయుత పెన్షన్దారులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీహెచ్పీఎస్ బానోత్ సైదులు, పలువురు వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.



# రష్యాలో మళ్లీ భూకంపం

### -బద్దలైన అగ్నిపర్వతం
### - సునామీ వచ్చే అవకాశం

**టీ మీడియా ఆగస్టు 3 :** రష్యాలో మరోసారి భూకంపం సంభవించింది. కురిల్ దీవులలో ఆదివారం సంభవించిన ఈ భూకంపం తీవ్రత రిక్టర్ స్కేల్పై 7.0గా నమోదైంది. యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్, జపాన్ వాతావరణ శాఖ ఈ విషయాన్ని వెల్లడించాయి. ఈ నేపథ్యంలో రష్యా అత్యవసర సేవల మంత్రిత్వ శాఖ పలు తీరప్రాంతాల్లో సునామీ హెచ్చరికలు జారీ చేసింది. అయితే ఇప్పటి వరకు ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టాలకు సంబంధించి వివరాలు తెలియరాలేదు. ఈ భూకంపం ధాటికి పలు నగరాల్లోని భవనాలు ఊగిపోయాయని, ప్రజలు భయభ్రాంతులకు గురై ఇళ్ల నుంచి పరుగులు తీసినట్లు రష్యా మీడియా పేర్కొంది.



**బద్దలైన అగ్నిపర్వతం**

శనివారం అర్ధరాత్రి రష్యాలోని కమ్చట్కా ద్వీపకల్పంలోని క్రాషెన్నినికోవ్ అగ్నిపర్వతం బద్దలైనట్లు స్థానిక మీడియా వర్గాలు పేర్కొన్నాయి. ఇటీవల సంభవించిన భారీ భూకంపం వల్ల దాదాపు 600 ఏళ్ల తర్వాత మొదటిసారి ఈ అగ్నిపర్వతం బద్దలైనట్లు రష్యా అత్యవసర సేవల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. దీంతో 6,000 మీటర్ల ఎత్తుకు బూడిద ఎగసిపడినట్లు వెల్లడించింది. అలాగే కమ్చట్కా ద్వీపకల్పంలోని అత్యంత చురుకైన అగ్నిపర్వతం క్ల్యూచెవ్స్కీ కూడా బద్దలైంది.

**నిద్రాణ అగ్నిపర్వతం అంటే ఏమిటి?**

నిద్రాణ అగ్నిపర్వతం అంటే ప్రస్తుతం చురుకుగా లేని అగ్నిపర్వతం. కానీ భవిష్యత్తులో పేలే అవకాశం ఉంటుంది. కమ్చట్కా ద్వీపకల్పంలోని క్రాషెన్నినికోవ్ అగ్నిపర్వతం చాలా కాలంగా ప్రశాంతంగా, నిద్రాణంగా ఉంది. కానీ ప్రస్తుత భూకంపం ప్రభావంతో అది బద్దలైంది. ఇలాంటి అగ్నిపర్వతాలనే నిద్రాణమైన అగ్నిపర్వతాలు అని అంటారు.

:

రష్యా తీరంలో సంభవించిన ఈ భూకంపం (8.8 తీవ్రత) అధునిక ప్రపంచ చరిత్రలో నమోదైన అత్యంత శక్తివంతమైన భూకంపాల్లో ఒకటని యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వే (యూఎస్?జీఎస్?) పేర్కొంది. అయితే ఈ భూకంపం తరువాత వరుసగా పలుమార్లు భూమి కంపించందని, అందులో రిక్టర్ స్కేల్?పై 6.9 తీవ్రతో సంభవించిన ఓ భూకంపం కూడా ఉందని తెలిపింది. ఈ భారీ భూప్రకంపనల ధాటికి రష్యా, జపాన్తో పాటు ఉత్తర పసిఫిక్లోని పలు దేశాల తీర ప్రాంతాలను సునామీ తాకింది. పసిఫిక్ ప్రాంతంలో 2011 తర్వాత ఇదే అత్యంత భారీ భూకంపమని నిపుణులు తెలిపారు.

# కొత్త రేషన్ కార్డులు వచ్చాయి

### - ఇళ్లల్లో 'గృహజ్యోతి' వెలిగేనా

**టీ మీడియా ఆగస్టు 3 సూర్యాపేట :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల్లో గృహజ్యోతి ఒకటి. ఈ పథకాన్ని ఇప్పటికే ఎంతో మంది వినియోగించగా తాజాగా ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులను జారీ చేయడంతో లబ్ధిదారుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. ఈ పథకం బలహీనవర్గాలు, నిరుపేద ప్రజలకు వరంగా మారిందని చెప్పవచ్చు. ప్రభుత్వం నెలకు 200 యూనిట్ల లోపు కరెంటును వినియోగించుకున్న వారికి జీరో బిల్లును ఇస్తున్న విషయం తెలిసిందే.



**200 యూనిట్లు దాటితే వర్తించదు**

రాష్ట్రంలో గృహజ్యోతి పథకం ప్రవేశపెట్టిన తర్వాత సూర్యాపేట జిల్లాలో గత ఏడాది మార్చి నెలలో 1.80 లక్షల మంది లబ్ధిదారులు ఉండగా, ఈ ఏడాది ఇప్పటి వరకు ఆ సంఖ్య 2,10,528 చేరింది. ఏ నెలలో అయినా విద్యుత్తు వినియోగం 200 యూనిట్లు దాటినట్లయితే ఈ గృహజ్యోతి పథకం వర్తించదు. ఆ నెలకు టారిఫ్ ప్రకారం బిల్లు చెల్లించాల్సి ఉంటుంది. తిరిగి వచ్చే నెలలో 200 లోపు యూనిట్ల విద్యుత్?ను మాత్రమే వినియోగిస్తే ఉచితం వర్తిస్తుంది.

**లబ్ధిదారులు మరింత పెరిగే అవకాశం**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవలే కొత్త రేషన్? కార్డుల పంపిణీని ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం కొత్తగా తెల్లరేషన్ కార్డులను అందజేస్తోంది. ఎంపీడీవో కార్యాలయాలు, మున్సిపాలిటీల్లో ప్రభుత్వ పథకాల నమోదుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేస్తే గ్రామాలు, పట్టణాల్లోనూ గృహజ్యోతి లబ్ధిదారులు మరింత పెరిగే అవకాశం ఉంది. ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చిన వెంటనే లబ్ధిదారులకు అవకాశం కల్పిస్తామని విద్యుత్? అధికారులు వెల్లడించారు.

**జిల్లాలో విద్యుత్తు**

**గృహ కనెక్షన్లు : 4,51,501,గృహజ్యోతి లబ్ధిదారులు : 2,10,528,కొత్తకార్డుదారులు : 23,630**

దరఖాస్తుల స్వీకరణకు స్పెషల్ కౌంటర్లు : నూతన రేషన్కార్డులు పొందిన వారికి ఉచిత కరెంట్, రాయితీపై గ్యాస్ సిలిండర్ తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తించనున్నాయి. పథకాలకు దరఖాస్తు చేసుకునేందుకు కొత్త రేషన్ కార్డుదారులకు రాష్ట్ర ప్రభుత్వం తాజాగా అవకాశం కల్పించింది. 10 సంవత్సరాలుగా రేషన్కార్డులు మంజూరు కాకపోవడంతో గత, ప్రస్తుత ప్రభుత్వంలో పలు పథకాలకు చాలా మంది అర్హులు దూరమయ్యారు. ప్రస్తుతం వారికి రేషన్కార్డులను మంజూరు చేయడంతో లబ్ధిదారుల్లో ఆశలు చిగురించాయి. వీరితోపాటు గతంలో రేషన్ కార్డు కలిగి ఉండి ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందనివారు సైతం వాటికోసం దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తుల స్వీకరణకు పురపాలక ఆఫీసులు, ఎంపీడీవో(మండల్? పరిషత్? డెవలప్?మెంట్ ఆఫీసర్?) కార్యాలయాల్లో స్పెషల్ కౌంటర్లను ఏర్పాటు చేశారు.

**దరఖాస్తు విధానం ఇలా**

గ్రామీణ ప్రాంతాలకు సంబంధించిన వారు ఎంపీడీవో(మండల పరిషత్తు కార్యాలయాల్లో), పట్టణాల్లోని లబ్ధిదారులు పురపాలక కార్యాలయాల్లో సంప్రదించాల్సి ఉంటుంది.రాయితీ గ్యాస్ కోసం లబ్ధిదారులు తమ ఆధార్కార్డు, తెల్లరేషన్ కార్డు జిరాక్స్లతో పాటు గ్యాస్ కనెక్షన్ ధ్రువీకరణ పత్రాలు కౌంటర్లతో సమర్పించాలి.దరఖాస్తు నంబర్?ను ప్రజా పరిపాలనలో కలిగి ఉండాలి.అప్పుడు మాత్రమే వారు పథకాలకు అర్హతను పొందుతారు.కాగా ప్రస్తుతం వెబ్సైట్లో రాయితీ వంటగ్యాస్ ఆప్షన్ ఓపెన్ కావడంలేదని గృహజ్యోతి స్కీమ్ ఆప్షన్ మాత్రమే సెలక్ట్ అవుతుందని అధికారులు చెబుతున్నారు.



## పూర్వ విద్యార్థినిల సమ్మేళనం

**టీ మీడియా, ఆగస్టు 3, ఆత్మకూరు:**వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలోని బాలికల పాఠశాలలో 2000- 2001 పాఠశాల యొక్క విద్యార్థినిలు 25 సంవత్సరాల తర్వాత కలిసి స్నేహితుల దినోత్సవం రోజు పండుగ లాగా చేసుకున్నారు. తమ గురువులు దామోదర్ రెడ్డి అలివేలమ్మ, బీచుపల్లి లను పూలమాలలతో శాలువాలతో సన్మానించి వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. చాలా సంవత్సరాల తర్వాత కలిసిన అందరూ ఒకరిని ఒకరు ఫోటోలు దిగుతూ సెల్ఫీలు తీసుకుంటూ సరదాగా గడిపారు. ఈ కార్యక్రమంలో సుజాత రమాదేవి పావని దేవేంద్రమ్మ తదితరులు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



## కోటిలింగాల గుడి చైర్మన్ గా పూదరి రమేష్

**టీ మీడియా ఆగస్టు 3:వెల్గటూర్:** కోటిలింగాల గుడి చైర్మెన్ గా పూదరి రమేష్ ను మంత్రి లక్ష్మణ్ కుమార్ ఆదివారం ప్రమాణస్వీకారం చేపించారు.కమిటీ సభ్యులుగా రాపాక రాయకోటి,బుద్దె రవి,మెరుగు శ్రీనివాస్,గుమ్ముల వెంకటేష్,దేవి లావణ్య, గోనె రాజిరెడ్డి, నియమితులయ్యారు.తధానంతరం మంత్రి కోటిలింగాల స్వామి దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శైలెందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ మెరుగు మురలీధర్ గౌడ్ ఉపసర్పంచ్ సందీప్ రెడ్డి కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్యవైశ్య రాజకీయ చైతన్య సదస్సు

**టి మీడియా, ఆగస్ట్ 3,నేలకొండపల్లి :**ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ పాలేరు నియోజకవర్గ రాజకీయ చైతన్య సదస్సు నేలకొండపల్లి పట్టణ %ీ% వర్తక సంఘం రేగూరి హనుమంతరావు ఆధ్వర్యంలో స్థానిక నేలకొండపల్లి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపంలో విజయవంతంగా నిర్వహించడం జరిగినది. పాలేరు నియోజకవర్గంలో ఉన్నటువంటి నేలకొండపల్లి, కూసుమంచి, తిరుమలాయపాలెం, ఖమ్మం రూరల్, మండల అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులు, పొలిటికల్ లీడర్స్ హాజరైనారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ పొలిటికల్ చైర్మన్ రంగా హనుమంతరావు గారు సభాధ్యక్షులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు శ్రీ పసుమర్తి సీతా చందర్రావు గారు విచ్చేశారు. ఆర్యవైశ్యులు రాజకీయంగా చైతన్యవంతులుగా ఉండాలని ఏ పార్టీ నుంచి మన ఆర్యవైశ్యులకు టికెట్ వచ్చిన అందరం కలిసి యూనిటీగా ఆ వ్యక్తిని గెలిపించుకోవాలని మాట్లాడుతూ ప్రతినిత్యం ప్రజలతో మమేకమై పేద ప్రజల కోసం కష్టపడి పనిచేయాలని ఆర్యవైశ్యులలో పేదవారై ఉండి ప్రభుత్వ పథకాలు అందని వారు ఎవరైనా ఉంటే నా దృష్టికి తీసుకువస్తే ఆ నియోజకవర్గస్థాయిలో ఉన్నటువంటి లీడర్స్ తో మాట్లాడి నాయకులను కలిసి నా వంతుగా మీకు న్యాయం చేస్తానని తెలియపరచారు. పాలేరు నియోజకవర్గంలో పేద ఆర్యవైశ్యులకు రేషన్ కార్డులు గాని, గృహ నిర్మాణంగాని తదితర విషయాల్లో స్థానిక శాసనసభ్యులు, రెవెన్యూ శాఖా మాత్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి గారి ద్రుష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమానికి జిల్లా కోశాధికారి పసుమర్తి వెంకటేశ్వరరావు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు , జిల్లా ముఖ్య సమన్వయకర్త చారుగుండ్ల నరసింహమూర్తి, ఆర్గనైజింగ్ సెక్రటరీ పాల్వాయి వెంకటేశ్వరరావు, సంయుక్త కార్యదర్శి పాల్వాయి సీతారామారావు, పొలిటికల్ కో చైర్మన్ మాటూరి సుబ్రమణ్యం, నేలకొండపల్లి మండల అధ్యక్షులు దోసపాటి చంద్రశేఖర్, కూసుమంచి మండల అధ్యక్షులు, వేముల శ్రీనివాస్, తిరుమలాయపాలెం మండలం అధ్యక్షులు ఆమంచి దయాకర్, జిల్లా మాజీ అధ్యక్షులు గెల్లా జగన్మోహన్రావు, వెంకటేశ్వర స్వామి దేవాలయం చైర్మన్ కనమర్లపూడి రమేష్, మాజీ సర్పంచ్ వంగవీటి నాగేశ్వరరావు, రేగూరి శ్రవణ్ కుమార్, వందనపు నాగేశ్వరరావు, బోనగిరి కిరణ్, కొత్తా రాణి, తెల్లాకుల జయశ్రీ, కొత్త కరుణ, కాజా చక్రధర్ రావు తదితర ఆర్యవైశ్య ప్రముఖులు ఇవ్వడం జరిగింది. అంతేకాకుండా ఆర్యవైశ్య మాజీ సర్పంచులు, మాజీ వార్డ్ మెంబర్లు, సొసైటీ చైర్మన్లు, మాజీ డైరెక్టర్లు, మాజీ ఎంపీటీసీలు అత్యధికంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరిని అభినందిస్తూ పట్టణ అధ్యక్షులు రేగురి హనుమంతరావు ముఖ్యఅతిథి గారికి మరియు అతిధులను సన్మానించడం జరిగినది.

# మీ ఓటర్ కార్డు దర్యాప్తునకు అప్పగించండి

### - తేజస్విని కోరిన ఈసీ



**టి మీడియా, ఆగస్ట్ 3,ఢిల్లీ బ్యూరో:** అధికారికంగా జారీ చేయనప్పటికీ తన వద్ద ఉన్నట్లు పేర్కొన్న ఓటరు ఐడీ కార్డును దర్యాప్తు కోసం అప్పగించాలని ఎన్నికల సంఘం ఆర్జేడీ నాయకుడు తేజస్వి యాదవ్ను కోరింది. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ లో భాగంగా ప్రచురించిన ముసాయిదా ఓటర్ల జాబితాలో తన పేరు లేదని ఇటీవల తేజస్వి తెలిపారు. తన ఓటర్ ఐడీ కార్డు నంబర్?తో ఆన్?లైన్?లో వెతికానని, తన గుర్తింపు సంఖ్య మార్చేశారని ఆరోపించారు.దీంతో పట్నా ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ త్యాగరాజ తేజస్వీ యాదవ్?కు లేఖ రాశారు. అందులో ఆగస్టు 2వ తేదీన విలేకరుల సమావేశంలో పేర్కొన్న ఓటర్ ఐడీ నంబర్ అధికారికంగా జారీ చేయలేదని తమ ప్రాథమిక దర్యాప్తులో తేలిందని తెలిపారు. కాబట్టి వివరణాత్మక దర్యాప్తునకు సహకరించాలని కోరారు. అందుకుగాను మీరు ఓటర్ గుర్తింపు కార్డును తమ అందజేయాలని అభ్యర్థించారు.ఓటర్ల జాబితాలోని ఇ పి ఐ సి నంబర్ గౌరవనీయ ప్రతిపక్ష నాయకుడు 2020 అసెంబ్లీ ఎన్నికల్లో తన అఫిడవిట్లో సమర్పించినది. ఆయన వద్ద మరొక నంబర్తో కూడిన మరొక ఇ పి ఐ సి కార్డు కూడా ఉంటే, అది దర్యాప్తు విషయమని అన్నారు. అదే సమయంలో ఎన్డీయే నాయకులు అజయ్ అలోక్, నీరజ్ కుమార్, రాజేశ్ భట్ తేజస్వీ యాదవ్?పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

**రాహుల్‌ను అడిగి తెలుసుకోండి!**

యాదవ్ రెండు కార్డులు కలిగి ఉండడం వల్ల ఆయనపై కేసు నమోదు చేయాలని, అది అనుమతించే విషయం కాదని తెలిపారు. తేజస్వి చేసిన మోసం, ఎన్నికల సంఘాన్ని బెదిరిస్తున్న అణుబాంబు అవునా? కాదా? అని ఆయన కూటమి భాగస్వామి అయిన రాహుల్ గాంధీని అడిగి తెలుసుకోవాలని సూచించారు. ఇండియా కూటమి రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఒక నిర్దిష్ట ఓటమిని చూస్తోందని ఎద్దేవా చేశారు.మరోవైపు, బిహార్ డ్రాఫ్ట్ రోల్ నుంచి పేర్లను చేర్చాలని లేదా తొలగించాలని ఇప్పటివరకు ఏ పార్టీ డిమాండ్ చేయలేదని ఎన్నికల సంఘం తెలిపింది. ఆగస్టు 1న మధ్యాహ్నం 3 గంటల నుంచి ఆగస్టు 3వ తేదీ మధ్యాహ్నం 3 గంటల మధ్య, క్లెయిమ్‌లు, అభ్యంతరాల కింద ఎటువంటి డిమాండ్ అందలేదని వెల్లడించింది. కానీ వ్యక్తిగతంగా, పేర్లను చేర్చడానికి లేదా అనర్హులు అని పేర్కొన్న వారి తొలగింపు కోసం ఓటర్ల నుంచే 941 క్లెయిమ్‌లు, అభ్యంతరాలు అందాయని చెప్పింది.ఎన్నికల సంఘం తన అధికారాలను దుర్వినియోగం చేయడంపై రాజకీయంగా, చట్టపరంగా పోరాడాలని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పి.చిదంబరం తెలిపారు. ఎన్నికల కమిషన్ రాష్ట్రాల ఎన్నికల స్వభావాన్ని, నమూనాలను మార్చడానికి ప్రయత్నిస్తోందని ఆరోపించారు. బిహార్ ఓటర్ల సవరణ ప్రక్రియ మరింత ఆసక్తికరంగా మారుతోందని మాజీ హోంమంత్రి అన్నారు. రాష్ట్రంలో 65 లక్షల మంది ఓటర్లు ఓటు హక్కును కోల్పోయే ప్రమాదంలో ఉండగా, తమిళనాడులో 6.5 లక్షల మందిని ఓటర్లుగా చేర్చడం ఆందోళనకరమైని అన్నారు.

